www.prajasakti.com

ప్రజాశక్తి

బుధవారం 4 సెప్టెంబర్ 2024

5



డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ

వ్యాధులపై హాస్టల్ విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి-మామిడికుదురు

స్థానిక ప్రభుత్వ బాలుర వసతి గృహంలో నగరం పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ కెజె.ప్రశాంత్ ఆధ్వర్యంలో మంగళవారం 96 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. వారికి అవసరమైన మందులు అందజేశారు. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతపై వివరించడమే కాకుండా వివిధ రకాల వ్యాధులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సిహెచ్ఒ కెఎస్.సత్యవతి, ఎంపిహెచ్ఎస్ బిహెచ్ వి.సత్యనారాయణ, హెచ్‌వి కెవి.శ్రీనివాసరావు, ఎంఎల్‌హెచ్‌పిలు రోషిణి, కె.శిరీష, ఎఎన్‌ఎంలు ఎం. జయకుమారి, కె.దుర్గాదేవి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ కెజె. ప్రశాంత్

'ఫిష్ ల్యాండింగ్' పై సమీక్ష

▸ మత్స్య శాఖకు సంబంధించి వివరాలను

అధికారులతో చర్చించిన కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్

ప్రజాశక్తి-అమలాపురం

ఫిష్ ల్యాండింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులపై జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మంగళవారం అమలాపురం కలెక్టరేట్లో కలెక్టర్ మత్స్య శాఖకు సంబంధించి పలు వివరాలను అధికారులతో మాట్లాడారు. జిల్లాలో నదులు కాలువలు సముద్రాల్లో ఎంతమంది మత్స్యకారులు చేపల వేట చేస్తూ జీవనం సాగిస్తున్నారో తెలపాలన్నారు. సముద్రం లోపల వేటకి వెళ్లేటప్పుడు బాహ్య ప్రపంచంతో ఎలా కమ్యూనికేట్ అవుతున్నారు అని ఆరా తీశారు. భైరవపాలెం, బలుసుతిప్ప, కొత్తపాలెం ఓడరేవు, వాసాల తిప్ప, అంతర్వేదిపాలెం, కరవాకలోని ఫిష్ ల్యాండింగ్ కేంద్రాల్లో జెట్టీలు, వేలం పాట హాలు, వల మరమ్మతు చేసుకునే హాలులు, చేపల స్టోరేజ్ గదులు లాంటి మౌలిక సదుపాయాలపై ఆరా తీశారు. ఆయా కేంద్రాల్లో సంబంధిత మౌలిక సదుపాయాల పూర్తి వివరాలు సమర్పించాలన్నారు. ఫిష్ ల్యాండింగ్ కేంద్రాల నుంచి చేపలను ఏ ప్రాంతాలకు ఎగుమతి చేస్తున్నారు, జిల్లాలో ఉన్న ఫిష్ ప్రాసెసింగ్ కేంద్రాల వివరాలను సమర్పించాలన్నారు. జిల్లాలో సుమారు 36 వేల ఎకరాలు ఆక్వా కల్చర్ కింద సాగు జరుగుతోందన్నారు. అందులో 28 వేల ఎకరాలు ఆక్వా జోన్లో ఉన్నాయని అధికారులు కలెక్టర్కు తెలిపారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్

ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి ఎన్.శ్రీనివాస్, మత్స్యశాఖ ఎడిలు, ఎఫ్‌డిఒలు, విలేజ్ ఫిషరీస్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

ఒఎన్‌జిసి అధికారులతో జరిగిన సమావేశం

కొత్తపేట: జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఒఎన్‌జిసి అధికారుల సమావేశంలో కొత్తపేట ఎంఎల్‌ఎ బండారు సత్యానందరావు, మంత్రి వాసంశెట్టి సుభాష్, పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ మాధుర్, ఎంఎల్‌ఎలు అయితాబత్తుల ఆనందరావు, దాట్ల బుచ్చిబాబు, వేగుళ్ల జోగేశ్వరరావు, దేవ వరప్రసాద్,గిడ్డి సత్యనారాయణ అధికారులు పాల్గొన్నారు.

'ఉద్యాన' కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్

అంబాజీపేట: కొబ్బరిలో వచ్చే తెగుళ్లు, కొబ్బరి మొక్కలను పెంచడంలో వచ్చే ఇబ్బందులను శాస్త్రవేత్తలు, జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ అడిగి తెలుసుకున్నారు. అంబాజీపేటలోని డాక్టర్ వైఎస్ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయం-ఉద్యాన పరిశోధన కేంద్రాన్ని మంగళవారం కలెక్టర్ సందర్శించారు. పరిశోధనా కేంద్రంలో కొబ్బరిలో ఉత్పత్తి చేసే రకాలు, ఎంత మేరకు కొబ్బరి మొక్కలను ఉత్పత్తి చేస్తున్నారు, రైతుల నుంచి ఎంత మేరకు డిమాండ్ ఉంది, పరిశోధనా కేంద్రం ద్వారా రైతులకు ఎటువంటి సేవలు అందిస్తున్నారని అక్కడ శాస్త్రవేత్తలను అడిగి తెలుసుకున్నారు. పరిశోధనా కేంద్రంలోని ల్యాబ్ లు మౌలిక వసతులను పరిశీలించారు. కోకో మొక్కలను పరిశోధన కేంద్రం నుంచి కోకో మొక్కలు డిమాండ్ ఎంత మేరకు ఉందో అడిగి తెలుసుకున్నారు. శాస్త్రవేత్తలు కొబ్బరిలో వచ్చే తెగుళ్లు, పురుగులను నివారించడానికి అక్కడి ల్యాబ్ లలో జీవ నియంత్రణ కారకాలను ఉత్పత్తి చేసే పద్ధతులను వివరించారు. నల్ల ముట్టి పురుగు, తెల్ల దోమ, ఆకుతేలు వంటి వాటిని నివారించడానికి ఉపయోగించే బదనికలను ఉత్పత్తి చేసే పద్ధతులను శాస్త్రవేత్తలు వివరించారు. కోనసీమ ప్రాంతంలో గోదావరి గంగా కొబ్బరి బొండం రకానికి డిమాండ్ ఉందని సంవత్సరానికి 25 వేల మొక్కల వరకు ఉత్పత్తి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఉద్యాన పరిశోధన కేంద్రం ముఖ్య శాస్త్రవేత్త ఎంవివి.చలపతిరావు, సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ వి.గోవిందరావు, శాస్త్ర వేత్తలు డాక్టర్ బి.నీరజ, డాక్టర్ వి.అనూష, డాక్టర్ ఎ.కీర్తి, అంబాజీపేట తహశీల్దార్ జె.వెంకటేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

నీట మునిగిన వరిచేల పరిశీలన

ప్రజాశక్తి -మామిడికుదురు

భారీ వర్షాలతో నగరంలో నీట మునిగిన వరి చేలను జిల్లా వ్యవసాయాధికారి వి.బోసు బాబు, డాట్ సెంటర్ సైంటిస్ట్ నందకిషోర్ బృందము మంగళ వారం పరిశీలించారు వరి చేలలో మురుగు నీరు మళ్లించిన తర్వాత 20 కేజీల యూరియా, 20 కేజీల పొటాస్ వేయాలని సూచించారు. అదే విధంగా తెగుళ్ల అరికట్టడానికి కార్బండైజెమ్, మాంకో జెట్ రెండు గ్రాములు లీటర్ నీటిలో కలిపి పిచికారీ చేయాలన్నారు. వర్షాలకు నీట మునిగిన పొలాలలో ఎకరానికి 10 గ్రాములు పొటాషియం నైట్రేట్ లీటర్ నీటిలో పిచికారీ చేయాలన్నారు. ఈ పంట, ఇకెవైసి త్వరితగతిన పూర్తి చేసుకోవాలని డిఎఒ తెలిపారు.



నీట మునిగిన వరిచేలు పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయ బృందం

ఈ కార్యక్రమంలో పీడీ వై.జ్యోతిర్మయ, ఎడిఎ ఎవిఎస్.రాజశేఖర్, ఎఒ జె.మనోహర్, పి.గన్నవరం వ్యవసాయ సహాయ సంచాలకులు జె.రామ్మోహనరావు, మండల వ్యవసాయాధికారి బి. మృదుల, వ్యవసాయ సహాయకులు ఎన్.లలిత, బి.కావ్య రైతులు తాటికాయల ఉదయభాస్కర్, రాయుడు ఆనందరావు, వాకా శ్రీనివాసరావు, సత్తి ధర్మారావు పాల్గొన్నారు.

బివి.లంకలో సిసి రోడ్ల ప్రారంభం

ప్రజాశక్తి-ఆలమూరు

నియోజకవర్గంలో అభివృద్ధిలో భాగంగా బడుగువానిలంకలో రూ. 10 లక్షలతో నిర్మించిన రెండు సిసి రోడ్లను కొత్తపేట ఎంఎల్‌ఎ బండారు సత్యానందరావు మంగళవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన తరువాత మొదలు పెట్టిన అభివద్ధిలో భాగంగా ఈ గ్రామంలో నిర్మించిన సిసి రోడ్లనే మొదట ప్రారంభించిన మార్గాలని అన్నారు. కార్యక్రమంలో ఎంపిపి తోరాటి లక్ష్మణరావు, మండల టిడిపి అధ్యక్షుడు మెర్ల గోపాలస్వామి, సర్పంచ్ దూలం వెంకటలక్ష్మి సత్తిబాబు,



శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎంఎల్‌ఎ బండారు

జెడ్‌పిటిసి సభ్యురాలు తోరాటి సీతామహాలక్ష్మి, ఎంపిటిసి సభ్యురాలు పడాల నాగలక్ష్మి, పాలూరి గోవిందు తదితరులు పాల్గొన్నారు.

మురుగు కాలువల ఆధునికీకరణకు వినతి

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

మురుగు కాలువలను ఆధునికీకరించకపోవడంతో ముంపు నీరు వరి చేల నుంచి దిగక ఏటా పంట నష్టపోతున్నామని వాటిని ఆధునికీకరించాలంటూ ఆర్‌డిఒ కె.కేశవర్ధన్‌రెడ్డికి రైతులు విన్నవించారు. గొల్లవిల్లి లో వర్షాలకు ముంపునకు గురైన వరిచేలను మంగళవారం ఆర్‌డిఒ పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు మురుగు కాలువల వలన పడుతున్న ముంపు కష్టాలను ఆయనకు వివరించారు. మండలంలోని మేజర్, మైనర్, మీడియం మురుగు కాలువలు మూసుకుపోవడంతో ఈ పరిస్థితులు తలెత్తుతున్నాయని రైతు నాయకులు అరిగెల నానాజీ, అడబాల సత్యనారాయణ, మంచెం బాలకష్ణ, మద్దింశెట్టి సీతారామస్వామి, నల్లా సత్యనారాయణ,



ముంపు వరిచేలను పరిశీలిస్తున్న ఆర్‌డిఒ కేశవర్ధన్ రెడ్డి

చిక్కం సూర్యమోహన్ తదితర రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని వారు కోరారు. నష్టాల నమోదుకు ముంపు సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని ఆర్‌డిఒ రైతులకు తెలిపారు.ఆయన వెంట తహశీల్దార్ విఎస్.దివాకర్, మండల వ్యవసాయ అధికారి జి. కుమార్ బాబు,వి ఆర్ ఒ,కె. చంద్రశేఖర్ ఉన్నారు.

డిగ్రీ కళాశాల్లో ప్రపంచ కొబ్బరి దినోత్సవం

ప్రజాశక్తి-కొత్తపేట

స్థానిక విశ్వకవి వేమన ప్రభుత్వ డిగ్రీ కళాశాల కొత్తపేట నందు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.పెద్ది రాజు అధ్యక్షతన డిపార్ట్మెంట్ ఆఫ్ బోటనీ ఆధ్వర్యంలో మంగళవారం ప్రపంచ కొబ్బరి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వృక్ష శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.పెద్ది రాజు మాట్లాడుతూ కొబ్బరి ప్రయోజనాల గురించి వివరిస్తూ కల్ప వృక్షంలా పిలవబడే కొబ్బరి ఆర్థిక పురోగతిని గురించి విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తమ అభిప్రాయాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో



కార్యక్రమంలో ప్రిన్సిపల్, అధ్యాపకులు

కళాశాల వైస్ ప్రిన్సిపల్ టి.రమాదేవి, డాక్టర్ జి.శ్రీనివాసులు, డాక్టర్ కె.సత్యనారాయణ, వక్ష శాస్త్ర అధ్యాపకులు ఎం.హేమలత, కెఎస్ ఎన్.ప్రసాద్, ప్రసన్న జ్యోతి, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

గిరిజనుల జీవన ప్రమాణాలను మెరుగుపర్చాలి

ప్రజాశక్తి-అంబాజీపేట

అంతరించిపోతున్న గిరిజన సమూహాల జీవన ప్రమాణాలు మెరుగు పరిచేందుకు స్థానిక సంస్థల పాలకవర్గాలు దృష్టి సారించాలని ఎంపిడిఒ జివి.సరోవరరావు అన్నారు. గంగలకుర్రు అగ్రహారం, వక్కలంక గ్రామాల సర్పంచ్‌లు దొంగ నాగేశ్వరరావు, వాసంశెట్టి రేవతి, పెదబాబు ఆధ్వర్యంలో మంగళవారం ప్రధాన మంత్రి జంజాతి ఆదివాది న్యాయ మహా అభియాన్ పథకం గురించి గ్రామ సభలు నిర్వహించారు. గ్రామాలలో నివసించే



మాట్లాడుతున్న ఎంపిడిఒ జివి.సరోవరరావు

గిరిజన సమూహాల జీవన ప్రమాణాలు మెరుగు పరిచేలా వారి సమస్యలు పరిష్కారానికి దృష్టి సారించాలని ఎంపిడిఒ అన్నారు. కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి బి.మమత, ఎపిఒ కృష్ణ, ఎంఇఒలు కె.వెంకటేశ్వరరావు, మోకా ప్రకాష్, ఎపిఎం గంగాధరరావు, పంచాయతీ కార్యదర్శులు కె.సత్యవేణి, వి.తాతాజీ, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహనా సదస్సు

ప్రజాశక్తి-ఆత్రేయపురం


గ్రామంలో మహర్షి స్కూల్ నందు విద్యార్థులకు మహిళలపై నేరాలు, భద్రత తదితర అంశాలపై మంగళవారం ఎస్‌ఐ ఎస్.శ్రీనివాస్ అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళల పట్ల జరిగే నేరాలు మరియు భద్రత, సైబర్ నేరాలు, ఆర్థికమైన నేరాలపై విద్యార్థులు ఏ విధంగా అప్రమత్తంగా ఉండాలని ఎస్‌ఐ అవగాహన కల్పించారు. మాదకద్రవ్యాలు, నాటు సారా, సేవించడం వలన ఏ విధంగా నష్టాలను విద్యార్థులకు వివరించారు. హెల్మెట్ ధరించడం వలన జరిగే ఉపయోగాలు తెలియజేశారు. విద్యార్థులు తో మాట్లాడి సమాజానికి కషి చేయాలని ఎస్‌ఐ తెలియజేశారు.

టాటా మ్యాజిక్ ఆటో యూనియన్ కార్యవర్గం

ప్రజాశక్తి-ముమ్మిడివరం

మండల టాటా మ్యాజిక్ ఆటో యూనియన్ నూతన కార్యవర్గ ఎన్నిక నగర పంచాయతీ పరిధిలోని స్థానిక ఆర్‌టిసి కాంప్లెక్స్ రోడ్డులోని సాయి బాబా ఆలయం ప్రాంగణంలో మంగళవారం టాటా మ్యాజిక్ ఆటో యూనియన్ సమావేశంలో జరిగింది. ఆటో యజమానులు సంక్షేమాన్ని దష్టిలో ఉంచుకుని పలు తీర్మానాలు చేశారు. అధ్యక్షుడిగా యల్లమిల్లి వెంకటేశ్వర రావు, సెక్రెటరీగా కోమానపల్లి లక్ష్మణ్, ఉపాధ్యక్షుడిగా రెడ్డి నాగేశ్వరరావు, జాయింట్ సెక్రెటరీగా బొంతు శ్రీనివాసరావు, ట్రెజరర్‌గా బి.కష్టారునలను ఎన్నుకున్నారు. సమావేశంలో టాటా మ్యాజిక్ ఆటో ఓనర్స్ మరియు డ్రైవర్స్ తదితరులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



సమస్యల పరిష్కారానికి ఆశాల ధర్నా

వైద్యాధికారులకు వినతిపత్రాల అందజేత



అమలాపురంలో వైద్యాధికారికి వినతిపత్రం అందజేస్తున్న ఆశా వర్కర్లు

ప్రజాశక్తి-యంత్రాంగం

రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జిల్లాలో అన్ని పిహెచ్‌సిల వద్ద మంగళవారం ఆశా వర్కర్లు ధర్నాలు చేసి వైద్యాధికారులకు వినతి పత్రం అందజేశారు.

అమలాపురం: రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా అమలాపురం స్థానిక ఏరియా ఆసుపత్రి వద్ద ధర్నా నిర్వహించి, వైద్యాధికారి కి వినతిపత్రం అందజేశారు. ఆశా వర్కర్లకు వేతనాలు పెంచాలని 2024 ఫిబ్రవరి 9న ప్రభుత్వం ఎపి ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర ప్రతినిధి వర్గంతో జరిపిన చర్చల్లో కుదిరిన ఒప్పందాలు జీవోలు సర్కులర్ వెంటనే విడుదల చేయాలన్నారు. ఆశా వర్కర్లకు వేతనాలు పెంచాలని, ఫీల్డ్ వర్క్ ,సెంటర్ వర్క్, అదనపు వర్కులు తగ్గించాలని, పనిచేయని సెల్ ఫోన్ల తీసుకుని నాణ్యత గల సెల్ ఫోన్స్ ఇవ్వాలని, 60 సంవత్సరాలు వచ్చిన ఆశ వర్కర్ ని 62 సంవత్సరాలకి పెంచిన జీవో వచ్చే వరకు తొలగించరాదని తదితర సమస్యలను పరిష్కరించాలని డిమాండ్‌చేశారు. కోల్‌కత్తాలో వైద్యురాలిపై అత్యాచారం, హత్య ఘటనకు సంబంధించి నిందితులకు కఠినమైన శిక్ష విధించేలా చట్టాలు తీసుకురావాలన్నారు. **రామచంద్రపురం:** ఆశా వర్కర్లకు వేతనాలు పెంచాలని ద్రాక్షారామ ఆరోగ్య కేంద్రం వద్ద ఆశా వర్కర్లు ధర్నా నిర్వహించారు. 2024 ఫిబ్రవరి 9న ప్రభుత్వం ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రతినిధి వర్గంతో జరిపిన చర్చల్లో కుదిరిన ఒప్పందాలు జీవోలు సర్కులర్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఆశీవ వర్కర్స్ నాయకులు సుభాషిణి, దేవి మాట్లాడుతూ ఆశా వర్కర్లకు వేతనాలు పెంచాలని,ఆశ వర్కర్స్ సమస్యలపై కుటుంబ సంక్షేమ శాఖ రాష్ట్ర ప్రతినిధుల వర్గంతో జరిపిన ఒప్పంద జీవోలను వెంటనే విడుదల చేయాలని తదితర సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. అదే విధంగా వెల్ల,



ద్రాక్షారామ ఆరోగ్య కేంద్రం వద్ద ధర్నా నిర్వహిస్తున్న ఆశా వర్కర్లు

కుందూరు ,దంగేరు, ఆరోగ్య కేంద్రాల వద్ద ఆశ వర్కర్లు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. సిఐటియు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాలకు ఆశాలు పాల్గొన్నారు. అనంతరం వైద్యాధికారులకు వినతిపత్రం అందజేశారు. **ఐ.పోలవరం:** రాష్ట్రవ్యాప్తంగా ఆశా వర్కర్స్ యూనియన్(సిఐటియు) పిలుపుమేరకు ఐ పోలవరం మండలంలో ఉన్న పిహెచ్‌సి వద్ద ధర్నా నిర్వహించారు. మంగళవారం జి.వేమవరం పిహెచ్‌సి వద్ద సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా చేసి మెడికల్ ఆఫీసర్ ఇందిరా వినతి పత్రంతో కూడిన డిమాండ్ నోటీసును అందించారు. సిఐటియు.జిల్లా అధ్యక్షులు జి దుర్గాప్రసాద్ ప్రతినిధిగా పాల్గొని ఉద్దేశించి మాట్లాడుతూ 2024 ఫిబ్రవరి 9న ప్రభుత్వం ఆశా వర్కర్ల యూనియన్ రాష్ట్ర ప్రతినిధి వర్గంతో జరిపిన చర్చల్లో కుదిరిన ఒప్పందాలను జిఒలను మరియు సర్కులర్స్ వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఆశా వర్కర్స్ పని భారంతో ఇబ్బందులకు గురవుతున్నారని, ఫీల్డ్



జి.వేమవరం పి.హెచ్ సి వైద్యాధికారికి వినతి పత్రం అంజేస్తున్న సిఐటియు జిల్లా అధ్యక్షులు దుర్గాప్రసాద్, ఆశా వర్కర్లు

వర్క్, సెంటర్ వర్క్ అదనపు పనులు వలన సమస్యలు ఎదుర్కొంటున్నారు .ఆశా వర్కర్లకు ఇచ్చిన మొబైల్ ఫోన్ సరిగ్గాపనిచేయడంలేదన్నారు. నాణ్యత గల సెల్ ఫోన్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. స్థానిక సమస్యల పరిష్కారానికి జిల్లాలో జాయిన్ మీటింగ్ ఏర్పాటు చేయాలన్నారు. ఒప్పందం జిఒలు వెంటనే విడుదల చేయాలన్నారు. 60 సంవత్సరాల నిండిన ఆశాలను రిటైర్మెంట్ జిఒలు విడుదల అయ్యే వరకు ఆపాలని, పని ప్రదేశాల్లో మహిళలకు రక్షణ కల్పించాలని, మహిళా రక్షణ చట్టం చేయాలని, అన్ని స్థాయిలలో లైంగిక వేధింపులు నిరోధక కమిటీలు ఏర్పాటు చేయాలన్నారు. పని ప్రదేశాల్లో కంప్లైంట్ బాక్స్‌ను ఏర్పాటు చేయాలని, కోల్‌కతా ట్రయినీ విద్యార్థినిపై అఘాయిత్యానికి పాల్పడిన దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మీ భూలక్ష్మి , పి.మణి, ఆర్.మణి, వి.మహాలక్ష్మి, డి.కృష్ణకుమారి, కనకదుర్గ, పి.మహేశ్వరి పాల్గొన్నారు.

నర్సిపూడిలో హరితాంధ్రప్రదేశ్

ప్రజాశక్తి-ఆలమూరు

డిప్యూటీ సిఎం కొణిదెల పవన్ కళ్యాణ్ ఇచ్చిన పిలుపు మేరకు మండలంలోని నర్సిపూడిలో హరితాంధ్రప్రదేశ్ లో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమం మంగళవారం నిర్వహించారు ముఖ్య అతిదులుగా కొత్తపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి బండారు శ్రీనివాస్, రాజమహేంద్రవరం హిమాలయ బార్ అండ్ రెస్టారెంట్ అధినేతలు రాయుడు వెంకటస్వామి, రాయుడు సతీష్ హాజరైయ్యారు. గ్రామపంచాయతీలో మాజీ ఎఎంసి ఛైర్మన్ దున్నే స్వామి నాయుడు అధ్యక్షతన నిర్వహించిన క్లీన్ ఆంధ్ర, గ్రీన్ ఆంధ్రలో వారు విరివిగా పండ్ల జాతి మొక్కలను నాటారు. విజయవంతానికి కషిచేసిన రాయుడు బిన్నీ, మద్దిరెడ్డి సతీష్, దంగేటి ప్రసాద్ లను అభినందించి, గ్రామ పారిశుధ్య కార్మికులకు, హెల్త్ వర్కర్లకి, వద్దులకు దుప్పట్లు, ఫ్రూట్స్, కేకులు పంచారు మొక్కలు ఇచ్చిన దాతలు స్థానిక శ్రీవిద్య స్కూల్ అధినేత కామిరెడ్డి గాంధీ, ఉండమట్ల శేషగిరిరావు, ఆన్నందేవుల శ్రీమన్నారాయణ, రత్నం సుబ్రహ్మణ్యం తదితరులను అభినందించారు.

డిగ్రీ కళాశాల ఏర్పాటుకు ప్రభుత్వ ఆదేశంపై హర్షం

ప్రజాశక్తి-అమలాపురం

జిల్లా ముఖ్య కేంద్రం అమలాపురంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం తొలి అడుగులు వేస్తూ సోమవారం ఆదేశాలు జారీ చేసింది. దీనికి సంబంధించి ఉన్నత విద్యాశాఖ కొత్తపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్‌కి బాధ్యతలు అప్పగించింది. ఈ సందర్భంగా గత 50 సంవత్సరాలుగా లేని ప్రభుత్వ డిగ్రీ కళాశాలను అమలాపురంలో ఏర్పాటు చేసేందుకు అహర్నిశలు కషిచేసిన అమలాపురం ఎంఎల్‌ఎ అయితా బత్తుల ఆనందరావు, ఎంపీ గంటి హరీష్, ఎంఎల్‌సి ఐ.వెంకటేశ్వరరావు(ఐవి) అధికార యంత్రాంగానికి, ఇతర ప్రజాప్రతినిధులకు ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్‌యు) రాష్ట్ర ఉపాధ్యక్షులు రేవు తిరుపతిరావు, కామన్ మ్యాన్ ఫౌండేషన్ అధ్యక్షులు కాశి చంద్రమౌళి మంగళవారం అభినందనలు తెలియజేశారు. పిడిఎస్‌యు నాయకులు మాట్లాడుతూ అమలాపురంలో ప్రభుత్వ పాలిటెక్నిక్ ఐటిఐ ఇతర విద్యాసంస్థలు ఏర్పాటు చేయడానికి ప్రజాప్రతినిధులు మరింత కషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా హౌసింగ్ బోర్డ్ కాలనీ పి డి ఎస్ యు కార్యాలయంలో జరిగిన సమావేశంలో పిడిఎస్‌యు అమలాపురం డివిజన్ అధ్యక్షులు సాపే రమేష్, వి దుర్గాప్రసాద్, బి.ప్రతాప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

డిప్యూటీ సిఎం పవన్ పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి-యంత్రాంగం

జిల్లాలో పలుచోట్ల డిప్యూటీ సిఎం, గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్, సైన్స్ అండ్ టెక్నాలజీ, పర్యావరణ శాఖ మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు వేడుకలను జనసేన పార్టీ, టిడిపి శ్రేణులు మంగళవారం కూడా నిర్వహించారు.

ఐ.పోలవరం: పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు వేడుకలను పలుగ్రామాల్లో రెండవ రోజు కూడా మంగళవారం నిర్వ:హించారు. జనసేన, టిడిపి శ్రేణులు ఆధ్వర్యంలో పాతఇంజరం గ్రామంలో టిడిపి ముమ్మిడివరం నియోజకవర్గం మాజీ ఎంఎల్‌ఎ చెల్లి వివేకానంద స్థానిక ఉప సర్పంచ్ పేరాబత్తుల వెంకటరమణతో కలిసి మంగళవారం కేక్ కట్ చేశారు. ముందుగా రంగా విగ్రహానికి పూల మాలలువేసి నివాళులర్పించారు. పాతఇంజరం హైస్కూల్ విద్యార్థులందరికీ శ్రీకష్ణ దేవరాయ యూత్, రంగా యూత్ ఆధ్వర్యంలో చికిన్ బిర్యానితో భోజనం ఏర్పాట్లు చేశారు. వివేకానంద మాట్లాడుతూ సంక్షేమ పాలన అందించేందుకు పవన్ కళ్యాణ్ కషి చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో విద్యాకమిటీ ఛైర్మన్ రాచకొండ రాధా యిఔష్ణ, ధూళిపూడి రాంబాబు, రాచకొండ రాంబాబు పాల్గొన్నారు.

కపిలేశ్వరపురం: చిన్న కోరుమిల్లి గ్రామంలో పెరాల్సిస్ వ్యాధితో బాధపడుతున్న బాధితురాలు చీకట్ల లక్ష్మీ పార్వతిని మండపేట నియోజకవర్గ జనసేనపార్టీ ఇంచార్జ్ వేగుళ్ళ లీలాకృష్ణ పరామర్శించారు. డిప్యూటీ సిఎం, జనసేనపార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పుట్టినరోజును పురస్కరించుకుని జనసేవాదళ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రూ.15 వేలు ఆర్థిక సాయాన్ని లీలాకృష్ణ చేతుల మీదుగా బాధితురాలికి అందజేశారు. బాధిత కుటుంబానికి తాము అండగా ఉంటామని ఆయన భరోసా ఇచ్చారు. **అమలాపురం:** పట్టణం 9 వార్డు జనసేన నాయకులు ఝాన్సీ లక్ష్మి భాయి పురపాలక ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు గొడుగులు అందచేశారు. పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా జనసేన కౌన్సిలర్ గొలకోటి విజయలక్ష్మి ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థులకు పవన్ కళ్యాణ్ ఫొటో ఉన్న జనసేన గొడుగులు, చాక్ లెట్లు, బిస్కట్లు పంచి పెట్టారు. కార్యక్రమంలో జనసేన నాయకులు నల్లా సత్తిబాబు, నల్లా చైతన్య, ముత్యాల సత్తిబాబు, మేకల బాబాజీ, కారెం వెంకటేశ్వరావు పాల్గొన్నారు.



చిన్నకోరుమిల్లిలో బాధితురాలు పార్వతికి ఆర్థిక సాయం

విజయవాడ వరద బాధితులకు సాయం



నిత్యావసర కిట్లను పంపిస్తున్న ఎంఎల్‌ఎ బండారు

ప్రజాశక్తి-యంత్రాంగం

విజయవాడ వరద బాధితులకు కలెక్టర్ ఆదేశాల మేరకు ఆహార పొట్లాలను సిద్ధంచేసి అధికారులు తరలించారు. ప్రజాప్రతినిధులు, పలువురువ్యక్తులు విజయవాడ వరద బాధితులుకోసం ఆహార కిట్లను, నిత్యావసరాల కిట్లను అందజేశారు.

రావులపాలెం: వరదలు, వర్షాలతో సతమతమవుతున్న విజయవాడ ప్రజలకు చేయూత అందించి అండగా నిలవాలని ఎంఎల్‌ఎ బండారు సత్యానందరావు కోరారు. విజయవాడ వరద బాధితులకు మంగళవారం ఆయన టిడిపి ఆధ్వర్యంలో నిత్యావసర వస్తువుల కిట్లను పంపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తపేట టిడిపి ఆధ్వర్యంలో 75 వేల టూత్ బ్రష్ లను,13 వేల హ్యాండ్ వాష్ ల లోడ్ ను లారీలో మంగళగిరి పార్టీ కార్యాలయానికి పంపించామన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు ఆకుల రామకృష్ణ, చిలువూరి సతీష్ రాజు,గుత్తుల పట్టాభి రామారావు, కంఠంశెట్టి శ్రీనివాస్, జక్కంపూడి వెంకటస్వామి, చీకరమిల్లి లవరాజు, కాసా విజయసాగర్ తదితరులు పాల్గొన్నారు. విజయవాడ వరద బాధితులకు ఆహారపొట్లాలు సరఫరా చేసే కార్యక్రమంలో కొత్తపేట ఇంచార్జ్ రెవెన్యూ డివిజనల్ అధికారి ఎస్ సుధాసాగర్ పాల్గొన్నారు. డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఆదేశాలు మేరకు మంగళవారం మండలంలో గల పొడగట్లపల్లి అన్న క్షేత్రలో సిద్ధం చేస్తున్న ఆహారాన్ని ఆర్డీవో పరిశీలించారు.అనంతరం ఆహారపొట్లాలు ప్యాకింగ్ రవాణాను దగ్గరుండి పర్యవేక్షించారు. ఆహార పొట్లాలను మండపేట తహశీల్దార్ తేజేశ్వరరావు, సిబ్బంది తో రవాణాచేసి క్యాంపు కార్యాలయం వారికి అందజేస్తారన్నారు. ఆహారపొట్లాలు ప్యాకింగ్ కు సహకరించిన డ్వాక్రా ఎపిఎం సువార్త, ఏనిమేటర్స్, డ్వాక్రా మహిళలను అభినందించారు. కార్యక్రమంలో ఇంచార్జ్ తహశీల్దార్ సిహెచ్ఎస్‌జి. పద్మ, ఆర్ఐ పి.రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆలమూరు: విజయవాడ వరద బాధితులకు రాయుడు కటుంబం మంగళవారం సాయం అందించింది. నర్సిపూడికి చెందిన మాజీ సొసైటీ అధ్యక్షులు స్వర్గీయ రాయుడు శంకు తనయులు రాజమహేంద్రవరం ఆర్‌వి రెస్టారెంట్, హిమాలయ బార్ అండ్ రెస్టారెంట్, స్వాగత్ హోటల్స్, మైత్రి గ్రాండ్ అధినేతలు గ్రామ మాజీ సొసైటీ ఛైర్మన్, రాజమహేంద్రవరం మాజీ కార్పోటర్ రాయుడు వెంకటస్వామి, రాయుడు సతీష్ ఆధ్వర్యంలో విజయవాడ వరద బాధితులకు సహాయ సహకారాలు అందించేందుకు మంగళవారం ప్రత్యేక చర్యలు చేపట్టారు. వారికున్న హోటల్స్ నుంచి 1500 వెజ్ బిర్యానీ ప్యాకెట్స్, ఆలు కర్రీ, మజ్జిగ, వాటర్ ప్యాకెట్స్ ను విజయవాడకు పంపించే ఏర్పాట్లు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ దాతలు ముందుకు వచ్చి బాధితుల సాయం అందించాలన్నారు.



రాజమహేంద్రవరంలో సిద్ధం చేస్తున్నఆహార పొట్లాలు

నేరాలు ఘోరాలు

పేకాడుతున్న 12 మంది అరెస్ట్

ప్రజాశక్తి-రౌతులపూడి

మండలంలోని రాజవరం గ్రామంలో పేకాట స్థావరంపై ఎస్ఐ వెంకటేశ్వరరావు తన సిబ్బందితో మంగళవారం దాడి చేశారు. ఈ సందర్భంగా 12 మంది పేకాడుతున్న వారిని అరెస్టు చేశామని, వారు వద్ద నుంచి రూ.8990 స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశామని ఎస్ఐ విలేకరులకు తెలిపారు

వ్యభిచార గృహంపై దాడి

ప్రజాశక్తి-తాళ్లరేవు

కాకినాడ జిల్లా తాళ్ళరేవు మండలం నీలపల్లి జగనన్న కాలనీలో మంగళవారం వ్యభిచారం గృహం పోలీసులు మంగళవారం దాడి చేశారు. ఈ దాడుల్లో నిర్వహిస్తున్న ఇద్దరు మహిళలను, ఒక పురుషుడినీ కోరంగి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. స్థానిక ప్రజలు ఫిర్యాదు మేరకు కోరంగి ఎస్ ఐ పి.సత్యనారాయణ ఆధ్వర్యంలో జగనన్న కాలనీలో ఒక గృహం పై దాడి చేయగా ముగ్గురు పట్టు బడ్డారు. గత కొంతకాలంగా నీలపల్లి పంచాయతీ పరిధిలో జగనన్న కాలనీలో యానాం మెట్టకూరు కి చెందిన ఒక మహిళ వ్యభిచారం నిర్వహిస్తున్నారని స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో మంగళవారం పోలీసులు నేరుగా దాడి చేయగా ముగ్గురు వ్యక్తులను అదుపులో తీసుకున్నారు.

వ్యక్తి పై కత్తితో దాడి

ప్రజాశక్తి-పిఠాపురం

పట్టణంలోని స్థానిక పాదగయ జంక్షన్ బై పాస్ రోడ్డు పై ఒక వ్యక్తిపై మంగళవారం కత్తితో దాడి జరిగింది. ఘటనపై బాధితుడు కె సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం తాను గతంలో కొంతమంది వ్యక్తులతో కలిసి చిట్ ఫండ్ కంపెనీ నిర్వహించనన్నాడు. కంపెనీ భాగస్వాములకు తనకు మధ్య వివాదాలు తలెత్తాయన్నాడు. ఈ విషయంపై పట్టణ పోలీస్ స్టేషన్, జిల్లా ఎస్పి కార్యాలయంలో ఫిర్యాదు చేశానన్నారు. తాను మంగళవారం సాయిబాబా గుడి వద్ద ఉండగా చిట్ ఫండ్ కంపెనీ భాగస్వాములలో ఒకరైన భాస్కర్‌రావు తను సామర్లకోట వెళ్ళాలని పాదగయ జంక్షన్ వద్ద దించమని అడగాడని తెలిపాడు. ఇద్దరూ కలిసి ద్విచక్రవాహనంపై వెళుతుండగా పాదగయ జంక్షన్ సమీపానికి వచ్చేసరికి బండిపై వెనక కూర్చున్న భాస్కర్ రావు తన పై కత్తితో ఒక్కసారిగా దాడి చేసి తన వద్ద ఉన్న నగదు బ్యాగును తీసుకొని పరారయ్యాడని బాధితుడు సత్యనారాయణ తెలిపాడు. గాయాలు పాలైన బాధితుడు స్థానిక ఒక ప్రయివేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ ఘటనపై సమాచారం తెలుసుకున్న పోలీసులు బాధితుడి నుంచి ఫిర్యాదు స్వీకరించి దర్యాప్తు చేస్తున్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో ఇద్దరికి జైలు, ఇద్దరికి జరిమానా

ప్రజాశక్తి-సామర్లకోట

సామర్లకోట పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో పట్టుబడిన ఇద్దరు వ్యక్తులకు న్యాయమూర్తి జరిమానా, మరో ఇద్దరికి రెండు రోజుల పాటు జైలు శిక్ష విధించినట్లు ఎస్ఐ పివిఎస్.మూర్తి మంగళవారం తెలిపారు. ఎస్పి విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు డ్రంక్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించగా నలుగురు మందుబాబులు పట్టుబడ్డారన్నారు. వారిని కాకినాడ స్పెషల్ జుడీషియల్ సెకండ్ క్లాస్ న్యాయమూర్తి నరసింహారావు ముందు హాజరు పరచగా వారికి జరిమానా, జైలు శిక్ష విధించినట్లు ఎస్ఐ చెప్పారు.

వివాహిత ఫిర్యాదుపై కేసు నమోదు

ప్రజాశక్తి-ముమ్మిడివరం

పరాయి వ్యక్తితో మాట్లాడుతున్నాననే నెపంతో అక్రమ సంబంధం అంటగట్టి తమ అత్తింటి వారు, గ్రామ పెద్దల సమక్షంలో బలవంతపు వివాహం చేయించారని ఓ వివాహిత చేసిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. వివరాలు ఇవి.. ఠానేలంక చిన్న పేట కు చెందిన మెల్లం దయామణి అదే గ్రామంలోని ఉన్నత పాఠశాలలో స్వీపర్‌గా పనిచేస్తుంది. ఆమె భర్త నాగార్జున కూడా అదే పాఠశాలలో వాచ్ మెన్‌గా పనిచేస్తున్నాడు. మంగళవారం తెల్లవారుజామున తన ఉద్యోగ విషయమై వాకింగ్ వెళ్తున్న అదే గ్రామానికి చెందిన పంచాయతీ వార్డు సభ్యుడు వివాహితుడు అయిన ఇసుకపట్ల ఈశ్వర్ కుమార్‌తో మాట్లాడుతోంది. అది చూసిన అత్తింటి వారు తనకు అతనికి అక్రమ సంబంధం అంటగట్టి పెద్దల సమక్షంలో తగువుపెట్టి తనకు ఈశ్వర్ కుమార్ కు అంబేద్కర్ విగ్రహం వద్ద బలవంతంగా వివాహం జరిపించారని దయామణి పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు ఎస్ఐ డి.జ్వాలాసాగర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

అక్రమ వసూలుపై ఫిర్యాదు

ప్రజాశక్తి-ముమ్మిడివరం

మండల మాల మహానాడు పేరిట కొంతమంది వ్యక్తులు పలువురు నుంచి అక్రమంగా సొమ్ములు వసూలు చేశారని ముమ్మిడివరం మాల మహానాడు జెఎసి నాయకులు మంగళవారం ముమ్మిడివరం పోలీసులకు ఫిర్యాదు చేశారు. గత నెల 21న భారత్ బందు పిలుపు మేరకు ముందు రోజు కొంతమంది వ్యక్తులు ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని పలు ప్రయివేటు ఆసుపత్రులు, వ్యాపార సంస్థలు, మార్కెట్ యార్డ్ కార్యదర్శి తదితరులు నుంచి సుమారు రూ.70 వేల నుంచి రూ.80 వేలు వరకు వసూలుకు పాల్పడ్డారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆయా ప్రాంతాల్లో సిసి కెమెరా ఫుటేజ్ ల ఆధారంగా అక్రమ వసూలుకు పాల్పడిన వ్యక్తులను గుర్తించామని, వారిపై చర్యలు తీసుకోవాలని మండల మాల మహానాడు జెఎసి నాయకులు ఫిర్యాదులో పేర్కొన్నారు.

బెల్లపు ఊట స్వాధీనం

ప్రజాశక్తి - తాళ్లపూడి

గోపాలపురం, తాళ్లపూడి మండల సరిహద్దులో పోలీసులు దాడులు నిర్వహించి 200 లీటర్ల చొప్పున బెల్లపు ఊటను నిల్వ ఉంచిన 40 పీపాలను స్వాధీనం చేసుకున్నారు. తాడిపూడి ఎత్తిపోతల పథకం కాలవ గట్టు సమీపంలో వీటిని స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. వీటి యజమానులు ఎవరిన్నది తెలియలేదని ఎస్ఐ రామకృష్ణ తెలిపారు.

ఉద్యోగ భద్రత కోసం బెవరేజెస్ సిబ్బంది వినతి

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం, గండేపల్లి

తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని ఎపి బెవరేజెస్ కార్పొరేషన్ కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు కోరారు. ఈ నెల 7న శాంతియుతంగా బంద్ నిర్వహిస్తామని వారు తెలిపారు. ఈ మేరకు మంగళవారం తూర్పు గోదావరి, కాకినాడలో పలువురు అధికారులకు వినతిపత్రాలు అందించారు. రాజమహేంద్రవరం సర్కిల్ పరిధిలోని ప్రభుత్వ మద్యం దుకాణాల సూపర్‌వైజర్స్, సేల్స్‌మెన్, వ్యాచ్‌మెన్‌లు కలిసి డిపో మేనేజరుకు వినతిపత్రం అందించారు. అనంతరం జిల్లా కలెక్టర్, ఎస్‌పిలకు వినతిపత్రాలు అందించారు. కూటమి ప్రభుత్వం నూతన మద్యం పాలసీలో తమ ఉద్యోగాలకు ఎటువంటి హామీ ఇవ్వని కారణంగా బంద్ చేపట్టినట్టు తెలిపారు. 2019లో 3,600 మద్యం దుకాణాలకు సంబంధించి ఇంటర్వ్యూలు చేసి 18 వేల మంది సిబ్బందికి ప్రభుత్వ మద్యం దుకాణాల్లో జీవనోపాధి కల్పించారన్నారు. దీంతో తమ కుటుంబాలను పోషించుకుంటున్నామని, ఒక్కసారిగా తమను తొలగిస్తే ఎలా బతకాలని ప్రశ్నించారు. కరోనా సమయంలో తమ ప్రాణాలకు లెక్కచేయక విధులు నిర్వహించామని గుర్తు చేశారు. కాకినాడ జిల్లా గండేపల్లిలో తహశీల్దారు, ఎస్‌ఐలకు వినతిపత్రాలు అందించారు.



రాజమహేంద్రవరంలో డిఎంకు వినతిపత్రం అందిస్తున్న ఉద్యోగులు

సాంకేతిక విద్యతో బంగారు భవిత

ప్రజాశక్తి-ఏలేశ్వరం

సాంకేతిక విద్య ద్వారా విద్యార్థులకు బంగారు భవిష్యత్తు ఉందని విప్రో టీమ్ లీడర్ డి.వసంత కుమార్ అన్నారు. ఈ మేరకు ఆయన స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు ప్రిన్సిపల్ డాక్టర్ డి.సునీత ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన కెరియర్ గైడెన్స్ అవగాహన సదస్సులో మాట్లాడారు. ప్రస్తుత ప్రపంచమంతా కంప్యూటర్‌పై ఆధారపడి నడుస్తోందని, కంప్యూటర్ విద్య విద్యార్థులకు అవసరమని తెలిపారు. కంప్యూటర్ రంగంలో విద్యార్థులకు ఉపాధి అవకాశాల గురించి, వివిధ రకాల కంప్యూటర్ కోర్సులు గురించి ఆయన వివరించారు. ప్రిన్సిపల్ సునీత మాట్లాడుతూ ప్రతి విద్యార్థి విద్యుత్‌తో పాటు కంప్యూటర్‌పై అవగాహన పొందాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

యానాం వార్తలు

అభివృద్ధి పనుల పరిశీలన

ప్రజాశక్తి-యానాం

స్థానిక ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ తన ఎంఎల్ఎ నిధుల నుంచి సుమారు రూ.62 లక్షల నిధులు పిడబ్ల్యూడి, మున్సిపాలిటీ ద్వారా రోడ్లు, డ్రయిన్‌ల నిర్మాణానికి గతంలో నిధులు కేటాయించారు. ఈ మేరకు మంగళవారం స్థానిక బెజవాడ గార్డెన్‌లో డ్రెయిన్లు, రోడ్లు, కల్వర్టు నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. సాధ్యమైనంత త్వరగా పనులు పూర్తిచేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పిడబ్ల్యూడి ఎఇ కాళ్ళ నాగరాజ్, మున్సిపల్ సిబ్బంది , కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.



సిబ్బందితో మాట్లాడుతున్న ఎంఎల్ఎ అశోక్

సత్యదేవుని ప్రసాదానికి ఎఫ్ఎస్ఎస్ఎఐ గుర్తింపు

ప్రజాశక్తి-అన్నవరం

అన్నవరం సత్య నారాయణ స్వామి ప్రసాదానికి భారత ఆహార భద్రత ప్రమాణాల సంస్థ (FSSAI) గుర్తింపు లభించడం పట్ల ప్రత్తిపాడు ఎంఎల్ఎ మరుపుల సత్యప్రభ హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం అన్నవరం కొండపై ఎంఎల్ఎ స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అధికారులు ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఎంఎల్ఎ సత్యప్రభ మాట్లాడారు. సత్యనారాయణ స్వామి ప్రసాదానికి స్వచ్ఛత, నాణ్యత, తియ్యదనంలో దేశఖ్యాతి లభించడం అభినందనీయం అన్నారు. ఆలయ సిబ్బందిని, పాలక వర్గాన్ని ఆమె అభినందించారు.



అధికారులను అభినందించిన ఎంఎల్ఎ సత్య ప్రభ

పోర్ట్ పోలీస్ స్టేషన్‌లో వాహనాల వేలం

ప్రజాశక్తి-కాకినాడ

కాకినాడలోని పోర్టు పోలీస్ స్టేషన్లో మూడు కేసుల్లో పట్టుబడ్డ రెండు ఫైబర్ పడవలను, ఒక మోటార్ సైకిల్‌కు మంగళవారం వేలం పాట నిర్వహించారు. ఈ మూడింటికి 18 శాతం జిఎస్‌టితో కలిపి రూ.లక్షా 59 వేలకు ముగ్గురు పాటదారులు వాటిని దక్కించుకున్నారని పోర్టు పోలీస్ స్టేషన్ సిఐ పి.సునీల్ కుమార్ తెలిపారు. మంగళవారం పోర్ట్ పోలీస్ స్టేషన్‌లో ఈ వేలం నిర్వహించారు. ఒక బోటును రూ.66 వేలకు చెట్ల వెంకటరెడ్డి, మరో బోటును రూ.45 వేలకు సంగాడి ఈశ్వరరావు, బైకును రూ.24 వేలకు కర్రి త్రిమూర్తులు దక్కించుకున్నారు. ఎక్సైజ్ శాఖ ఇన్స్పెక్టర్ ఎఎస్.దొర, 27 మంది పాట దారులు హాజరయ్యారు.

నేత్రదానంతో మరో ఇద్దరికి చూపు

ప్రజాశక్తి - తాళ్లరేవు

ఒక వ్యక్తి నేత్రదానం చేయడం వల్ల ఇద్దరికి చూపునిచ్చినవారవుతారని తాళ్లరేవు మాజీ సర్పంచ్ వాసంశెట్టి శ్రీనివాస్ అన్నారు. జాతీయ నేత్రదాన పక్షోత్సవాల్లో భాగంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ వెంకటరమణ ఆధ్వర్యంలో విద్యార్థులకు మంగళవారం నిర్వహించిన అవగాహన సదస్సులో శ్రీనివాస్ మాట్లాడారు. మరణించిన వ్యక్తి నుంచి 6 గంటల్లోపు నేత్రం నుంచి కార్నియాను సేకరించాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వాకపల్లి చిరంజీవి, గంజా సూరిబాబు, కుడుపూడి దుర్గాప్రసాద్, కాంద్రేకుల శ్రీనివాస్, వడ్డి విజయ్ కుమార్ పాల్గొన్నారు.

వరద సహాయక చర్యల్లో పాల్గొన్న ఎంఎల్ఎలు

ప్రజాశక్తి-యంత్రాంగం

విజయవాడలో వరద ప్రాంతాల్లో బాధితులకు సహాయక చర్యలు అందించి, వారికి అండగా నిలిచేందుకు డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాకు సంబంధిన పలువురు ప్రజాప్రతినిధులు అక్కడకు మంగళవారం వెళ్లారు.

అమలాపురం: విజయవాడలో బాధిత కుటుంబాలకు సహాయక చర్యలు అందించి, వారికి అండగా నిలవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంఎల్ఎలకు ఆదేశాలు జారీచేశారు. అందులో భాగంగా విజయవాడ 19 వ డివిజన్ లో వరదలో నీట మునిగిన ప్రాంతాలను అమలాపురం ఎంఎల్ఎ అయితాబత్తుల ఆనందరావు, రాష్ట్రమంత్రి గుమ్మడి సంధ్యారాణి, వైజాగ్ జాయింట్ కలెక్టర్ మయూరి అశోక్ లతో కలసి మంగళవారం పర్యటించారు. ఈ పర్యటన లో టిడిపి రాష్ట్ర మీడియా కో ఆర్డినేటర్ బోళ్ల సతీష్, టిడిపి ఎస్‌సి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పొలమూరి ధర్మపాల్, తెలుగు యువత రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ దంతులూరి వాసురాజు, ఎస్‌సి సెల్ రాష్ట్ర నాయకులు కోటి తదితరులు ఉన్నారు. **ముమ్మిడివరం:** వర్షాలకు వరదలతో అల్లాడుతున్న భాదితుల సహాయక చర్యల్లో ముమ్మిడివరం ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు పాల్గొని సేవలందించారు. ఇటీవల కురిసిన వర్షాలతో వరద ఉధతితో అల్లాడుతున్న బాధితులకు సహాయక చర్యలు త్వరితగతిన అందించేందుకు ప్రజా ప్రతినిధులు పాల్గొని సేవలు అందించాలనే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలతో మంగళవారం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పళ్ళ శ్రీనివాస్‌తో కలిసి ముమ్మిడివరం ఎంఎల్ఎ సుబ్బరాజు పాల్గొని విజయ వాడలోని 60 మరియు 61వ డివిజన్ పరిధిలోని బాధితుల సహాయక చర్యల్లో పాల్గొన్నారు.

వరద బాధితులకు ఆహార పొట్లాల తరలింపు

ప్రజాశక్తి-అన్నవరం, జగ్గంపేట

విజయవాడలో కురిసిన భారీ వర్షాలతో అతలాకుతలం అయిన వరద బాధితుల సహాయార్థం అన్నవరం దేవస్థానం నుండి పది వేల పులిహోర ప్యాకెట్లు, 42 వేల మంచినీళ్ల ప్యాకెట్లు, లోవ దేవస్థానం, శ్రీ మద్ది ఆంజనేయ స్వామి దేవస్థానం, కోట సత్తెమ్మ తల్లి దేవస్థానం ద్వారా పదివేల పులిహోర ప్యాకెట్లు మొత్తం 20 వేల ప్యాకెట్లు విజయవాడ కలెక్టర్ కార్యాలయానికి తరలించారు. జగ్గంపేటలో జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా బాధితులకు 40 వేల బిర్యానీ ప్యాకెట్లను ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూ తరలించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ నెహ్రూ మాట్లాడుతూ వరదనీటిలో చిక్కుకున్న అనేక కుటుంబాలు, ఇబ్బందులు పడుతున్నాయన్నారు.

నీటి సంఘాల ఎన్నికలకు సిద్ధం

ప్రజాశక్తి - తాళ్లరేవు

త్వరలో జరగబోయే నీటి సంఘాల ఎన్నికలకు రైతులు, నాయకులు సమాయత్తం కావాలని ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు ఆదేశాలు జారీ చేసినట్టు టిడిపి నాయకులు భజన సత్తిబాబు తెలిపారు. మంగళవారం పటవలలో నిర్వహించిన కూటమి నాయకులు, రైతుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా పటవల నీటి సంఘం అధ్యక్షునిగా సత్తిబాబును కూటమి నాయకులు, రైతులు ఏకగ్రీవంగా ప్రతిపాదించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కొత్తూరు కాశీ ఈశ్వరుడు, దంగేటి అన్వేష్, వత్సవాయి రాజబాబు, చెక్క అయ్యారావు, మేకల కృష్ణ, మేడిశెట్టి గోపాలం, పలువురు రైతులు పాల్గొన్నారు.

రైతు సేవా కేంద్రం, రిజిస్టర్ల తనిఖీ

ప్రజాశక్తి-అంబాజీపేట

చిరుతపుడిలో రైతు సేవా కేంద్రాన్ని మంగళవారం జిల్లా వ్యవసాయాదికారి వి.బోసుబాబు సందర్శించి రిజిస్టర్లు తనిఖీ చేశారు. పిఎసిఎస్‌లో ఎరువుల గోదాముల్లో నిల్వలు, స్టాక్ రిజిస్టర్ లు తనిఖీ చేశారు. ఇ కె వై సి ప్రక్రియ పరిశీలించారు. రైతులకు కావలసిన ఎరువులు అందుబాటులో ఉంచామన్నారు. వరితో పాటు కొబ్బరి, అరటి, కూరగాయల పంటలు ఇకెవైసి నమోదు చేయించుకోవాలన్నారు. ఈనెల 15 వరకూ నమోదు చేస్తారని ఆర్‌బికెల్లో సామాజిక తనిఖీ నిమిత్తం అందుబాటులో రైతుల జాబితా ఉంచుతామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి నేతల నాగరాజు, ఎఒ సిహెచ్‌డి.విజయ్ కుమార్, ఎఇఒ డి.దుర్గారావు, రైతులు బి.రామకష్ణ, ఎల్.నాగేశ్వరరావు, కె.సుబ్బారావు, విహెచ్ఎ ఎమ్.రవితేజ తదితరులు పాల్గొన్నారు.

సైబర్ దాడులపై అవగాహన అవసరం

ప్రజాశక్తి-ఏలేశ్వరం

ఇటీవల పెరిగిపోతున్న సైబర్ నేరాలపై విద్యార్థులు అవగాహన కలిగించుకోవాలని స్పార్క్ స్వచ్ఛంద సంస్థ సిఇఒ సాయి ప్రదీప్ పిలుపునిచ్చారు. మండలంలోని యర్రవరంలో మంగళవారం ప్రైవేట్ కళాశాల విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రదీప్ మాట్లాడుతూ స్పై కెమెరా దాడులు, ఫెడెక్స్ కొరియర్ పేరుతో మోసాలు, లైవ్ హ్యాకింగ్‌లపై వివరించారు. ప్రస్తుత సమాజంలో ప్రతి ఒక్కరికీ ఇంటర్నెట్, సెల్ ఫోన్ అత్యవసరంగా మారిందన్నారు, ఇదే అదనుగా భావించిన సైబర్ నేరగాళ్లు ఆన్‌లైన్ యాప్స్ ద్వారా మోసాలకు పాల్పడుతున్నారన్నారు. కాము కష్టపడి సంపాదించుకున్న సొమ్ము కోల్పోవడంతో పాటు, తమ వ్యక్తిగత డేటాను చోరీ చేసి వేధింపులకు గురి చేస్తున్నారని వీటిపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్పార్క్ సంస్థ కోఆర్డినేటర్ ఆదిత్య సాహుల్, సభ్యులు నాగసాయి, సుధీర్, స్వామి సుభాషిణి, విద్యార్థిని, విద్యార్థులు ఉన్నారు.

ఎంఎల్ఎ నానాజీకి ప్రజల కృతజ్ఞతలు

ప్రజాశక్తి -కరప

కాకినాడ రూరల్ ఎంఎల్ఎ పంతం నానాజీ సొంత ఖర్చులతో పూడిక తీత, గుర్రపు డెక్క తీయించడంతో ఆయనకు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. నాలుగు రోజులుగా కురిసిన వర్షాలకు తమ పంటకు ఎటువంటి నష్టం జరగకపోవడంతో వారు ఆనందం వ్యక్తం చేశారు. మంగళవారం అట్లకట్ట గ్రామంలో జనసేన పార్టీ మండల అధ్యక్షుడు బండారు మురళి రైతులు మాట్లడారు. గత ప్రభుత్వంలో రైతులు ఎంత మొర పెట్టుకున్నా పంట కాలువ పూడికలను తీయించలేదన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు ముద్రగడ రమేష్, ఎలుగుబంటి శ్రీనివాస్, భక్తుల సతీష్, వీరంరెడ్డి ముత్యాలరావు, యడ్ల శ్రీను, పుల్లయ్య ప్రసాద్, బిరుద భాస్కర్, గంటా నానిబాబు, బండారు ప్రసాద్, నక్కా మల్లేశ్వరరావు, మార్కండేయులు పాల్గొన్నారు

అంగరలో రక్తదాన శిబిరం

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

మండలంలోని అంగరలో వాసవి క్లబ్, ఇంటర్నేషనల్ వారోత్సవాల్లో భాగంగా మంగళవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. వాసవి, వనిత, విఆఎస్ పి.వార్నియర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ శిబిరాన్ని క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ కాళ్ళకూరి ప్రవీణ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రక్తదానం చేసిన వారికి ఫ్రూట్స్, డ్రింక్స్, డ్రై ఫ్రూట్స్ ఇవ్వడంతో పాటు సర్టిఫికెట్స్ కూడా అందజేశారు. అనంతరం బ్లడ్ బ్యాంక్ నిర్వహణకు వచ్చిన 'వైఎస్ఆర్, జక్కంపూడి రామ్మోహన్‌రావు' బ్లడ్ సెంటర్ డాక్టర్లను క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు, ట్రెజరర్లు, సత్కరించారు. కార్యక్రమంలో క్లబ్ సభ్యులు, గ్రామ ప్రజలు, తదితరులు ,పాల్గొన్నారు.



అంగరలో రక్తదానం చేస్తున్న పలువురు

విద్యార్థులకు సక్రమమైన ఆహారాన్ని అందించాలి

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం ద్వారా అందిస్తున్న ఆహారాన్ని సక్రమంగా అందించాలని ఎస్ఎంసి ఛైర్మన్ గుర్లింక చిన్నా కోరారు. భీమనపల్లి జెడ్పి ఉన్నత పాఠశాల్లో మధ్యాహ్న భోజనాన్ని ఆయన పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న ఆహారాన్ని, బియ్యాన్ని, కోడిగుడ్లను పరిశీలించారు. పరిశుభ్రమైన వాతావరణం లో ఆహారాన్ని వండి వడ్డించాలన్నారు ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం,ఎన్. సత్యనారాయణ మూర్తి ఉపాధ్యాయులకు చిన్నా పలు సూచనలు సలహాలు ఇచ్చారు.

ఎయిడ్స్‌పై అవగాహనా సదస్సు

ప్రజాశక్తి-ముమ్మిడివరం

మండలంలోని అన్నంపల్లి అంగన్‌వాడీ కేంద్రం వద్ద డ్వాక్రా మహిళా సంఘాలకు మంగళవారం జన కళ్యాణ్ వెల్ఫేర్ సొసైటీ అద్వర్యం లో ఎయిడ్స్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో రాష్ట్ర అంగన్ వాడి సాధికార డ్వాక్రా మహిళల ఆర్గనైజింగ్ కార్యదర్శి మెండి కమల ఎయిడ్స్ రహిత సమాజ నిర్మాణంలో మహిళ పాత్ర ఎంతో ముఖ్యమైనదని పేర్కొన్నారు. మహిళలు ఆరోగ్యం పట్ల అవగాహన కలిగి ఉండాలని, అలాగే హెచ్ఐవి, ఎయిడ్స్ ఏ విధంగా వ్యాపిస్తుంది, నివారణ మార్గాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో సీత, వరలక్ష్మి, సిహెచ్ శాంతి గుర్రాల అమలతోపాటు పలువురు పాల్గొన్నారు.

ముక్కామల పిహెచ్‌సిలో తనిఖీలు

ప్రజాశక్తి-అంబాజీపేట

ముక్కామల పిహెచ్‌సిని ఎంపిడిఒ జివి.సరోవరావు, ఇఒపిఆర్‌డి బి.మమత మంగళవారం తనిఖీ చేశారు. ఫీవర్ సర్వే అంశాలతో వైద్యాధికారిణిలు ఎ.ఇంద్రావతి, జివి.గీతాంజలీలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

వినాయక ఉత్సవాలకు అనుమతులు తప్పనిసరి

ప్రజాశక్తి-ఆలమూరు

సెప్టెంబర్ 7వ తేదీ నుంచి ప్రారంభం కానున్న వినాయక చవితి ఉత్సవాలకు మండల పరిధి 18 గ్రామాల్లో ఆయా ఉత్సవ కమిటీలు పోలీస్ శాఖ అనుమతులు తప్పక పొందాలని ఎస్ఐ ఎం.అశోక్ అన్నారు. ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ గ్రామాల్లో వివిధ ప్రదేశాల్లో నిర్వహించ తలపెట్టిన వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఎస్ఐ సూచించారు. ఈ ఏడాది చవితి ఉత్సవాల వివరాలను తెలుసుకునేందుకు ప్రభుత్వం సింగిల్ విండో విధానాన్ని అమలు చేసిందన్నారు. వినాయక చవితి ఉత్సవాల వల్ల ఎదుటి వారికి ఇబ్బందులు కలగ కూడదని, పందిళ్ల ఏర్పాటు కోసం వినాయక ఉత్సవ కమిటీలు ganeshutsav.net కు గాని ఫోన్ నెంబర్ 7995095800 వాట్సాప్ నంబర్ ను అనుమతి కోసం సంప్రదిస్తే మీ నంబర్ కు వచ్చే లింక్ పై క్లిక్ చేసిన తరువాత మీకు ఓటిపి వస్తుందని వివరించారు. ఆ తరువాత అనుమతి కోరుతూ దరఖాస్తు కోసం గూగుల్ ఫారం ఓపెన్ చేసి అందులో ఉన్న కాలమ్స్ ను పూర్తి చేసిన తర్వాత ఆ దరఖాస్తు ఆధారంగా పోలీసుల విచారణ చేసి సింగిల్ విండో పద్ధతి ప్రకారం అనుమతి మంజూరు చేయనున్నట్లు తెలిపారు. పోలీస్ నిబంధనల ప్రకారం ఇచ్చిన అనుమతి క్యూఆర్ కోడ్ పత్రాన్ని మందిరం ఆవరణంలో అతికించాలన్నారు. నిమజ్జన సమయంలో కమిటీ సభ్యులు జాగ్రత్తలు వహించాలన్నారు. **ఆత్రేయపుపురం** వినాయక చవితి ఉత్సవాలకు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని ఎస్ఐ ఎస్.శ్రీనివాస్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని 17 గ్రామాల్లో జరగబోయే వినాయక చవితి ఉత్సవాలను పండుగ వాతావరణంలో అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఎస్ఐ సూచించారు. ఈ ఏడాది చవితి ఉత్సవాల వివరాలను తెలుసుకునేందుకు ప్రభుత్వం సింగిల్ విండో విధానాన్ని అమలు చేసిందని వివరించారు.

శ్యాం ఫ్యామిలీకి సేవా పురస్కారం

ప్రజాశక్తి-ఆత్రేయపురం

శ్యాం మ్యాజిక్ ఫ్యామిలీ శ్రీ కాశీ అన్నపూర్ణ సేవ పురస్కారాన్ని అందుకున్నారు. ర్యాలి గ్రామానికి చెందిన శ్యామ్ జాదుగర్ మెగా మ్యాజిక్ ఫ్యామిలీ రావులపాలెం రెడ్డి కళ్యాణ మండపంలో కాశీ అన్నపూర్ణ సేవా సమితి వారి సేవా పురస్కారాన్ని కొత్తపేట ఎంఎల్ఎ బండారు సత్యానందరావు, రాష్ట్ర తెలుగు రైతు సంఘం ప్రధాన కార్యదర్శి ఆకుల రామకష్ణ చేతుల మీదుగా అందుకున్నారు. శ్యామ్ ఫ్యామిలీ కువైట సమయం నుంచి పలు సేవా కార్యక్రమాలను చేస్తూ వస్తున్నారు. అలాగే ప్రతి శనివారం వాడపల్లి వచ్చే కాలినడక భక్తులకు అల్పాహారం ఇస్తున్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి

ప్రజాశక్తి-రావులపాలెం

తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ మంగళవారం రావులపాలెంలో ప్రభుత్వ మద్యం దుకాణాల సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన నూతన మద్యం పాలసీ వల్ల తాము ఉద్యోగాలు కోల్పోయి రోడ్డున పడతామని మద్యం దుకాణాల సూపర్‌వైజర్లు, సేల్స్ మ్యాన్లు ఆందోళన వ్యక్తం చేశారు. ఐదేళ్లుగా విధులు నిర్వహిస్తున్న తాము కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి పనిచేశామన్నారు. తమ కుటుంబాలు రోడ్డున పడకుండా ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

పాస్‌పోర్టు పడి పోయినది

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా , కాట్రేనికోన మండలం, కాట్రేనికోన గ్రామం కంఠిమహంతి వరదీప్ S/o ప్రవీణ్ కుమార్ కు చెందిన పాస్ పోర్ట్ పడిపోయినది. పాస్ పోర్ట్ నెంబర్ **S 3807042.** ది **02-08-2024** తేదీన ఇంటి వద్ద నుండి కాట్రేనికోన సెంటర్ కు జిరాక్స్ నిమిత్తం వెళ్ళి తిరిగి వస్తుండగా మార్గం మధ్యలో పడిపోయినది. దొరికిన వారు క్రింది అడ్రస్‌కు అందజేయగలరు

కంఠిమహంతి వరదీప్
S/o ప్రవీణ్ కుమార్
H.no 3-184, రామాలయం వీధి
కాట్రేనికోన సెల్: 95738 63266

దస్తావేజులు పడి పోయినవి

నా పేరు చల్లా లక్ష్మీనారాయణ S/o. చల్లా సూర్యారావు అను నేను పిఠాపురం సబ్‌రిజిస్ట్రార్ ఆఫీసులో రిజిష్టర్ కాబడిని దస్తావేజు నెం. **795/2004** బ్యాంక్ లోను నిమిత్తము చేబ్రోలు మా ఇంటి నుండి **24-08-2024** గొల్లప్రోలు బ్యాంక్ వెళ్లే దారిలో సదర్ దస్తావేజు మార్గ మధ్యలో ఎక్కడో పడిపోయినది. దారిలో ఎంత వెతికిన దొరకలేదు. దొరికిన వారు ఈ క్రింది చిరునామాకు అందచేయగలరు.

చల్లా లక్ష్మీనారాయణ
S/o చల్లా సూర్యారావుచల్లా వారి వీధి,
చేబ్రోలు మండలం,కాకినాడ జిల్లా, 9192619262

GOVERNMENT OF ANDHRA PRADESH
APEWIDC, Kakinada Division

Short Tenders invited from contractors for NIT No. 3 to 5/2024-25, Dt: 03-09-2024 in 3 Districts (Kakinada, East Godavari & Konaseema) for 3 works Est. cost of Rs. 2.50 Lakhs to 24.00 Lakhs.
Last date for receipt of Short tender Notice Dt: 13-09-2024 upto 4.00 PM
Note: For further details can be viewed at https://tender.eprocurement.gov.in or contact 0884-2378457

Sd/- **R.JAYAKAR**
Executive Engineer, APEWIDC, Kakinada

ఒరిజినల్ దస్తావేజులు పడిపోయినవి

ప్రత్తిపాటి రవి, S/o. నతానియేలు, డో.నెం. 6-98, ఉప్పలగుప్తం, గోపాలపురం మండలం, పశ్చిమగోదావరి జిల్లాలో నివసిస్తున్న నా యొక్క **ఒరిజినల్ దస్తావేజులు** నెం. **5502/2009, Dt. 30-12-2009, SRO, రాజానగరం** మరియు **10349/2015, Dt. 3-10-2015, SRO, రాజానగరం** నెంబర్లు గల దస్తావేజులు **ది. 20-7-2024వ తేదీన** నేను మోటార్ బైక్‌పై వెళుతుండగా గోపాలపురం సెంటర్ నందు నాకు యాక్సిడెంటు జరిగింది. ఆ యాక్సిడెంటులో నా ఒరిజినల్ దస్తావేజులు సంచి పడిపోయినది. కనుక ఎవరికైనా దొరికిన యెడల ఈక్రింది అడ్రసుకు తెలియపర్చవలసిందిగా కోరుచున్నాను.

ప్రత్తిపాటి రవి, డో.నెం. 6-98
ఉప్పలగుప్తం, గోపాలపురం మండలం
పశ్చిమగోదావరి జిల్లా, సెల్: 9666464753

డాక్యుమెంట్ పోయినవి

కాకినాడ జిల్లా, ప్రత్తిపాడు మండలం ప్రత్తిపాడు గ్రామం డోరు నెం.17-08-2024వ తేదీన ప్రత్తిపాడు గ్రామం నుండి కాకినాడ బస్సులో వెళ్లడానికి ప్రత్తిపాడు బస్టాండులో బస్సు ఎక్కడానికి వెళ్లిన సమయంలో మా తాతగారు అయిన పగడం గోపాలస్వామి (తండ్రి) మహంకాళి అనువారికి చెందిన పిఠాపురం మండలం చిత్రాడ గ్రామానికి చెందిన సర్వే నెం.డోరు నెం 2-281లో గల యింటికి చెందిన ది.24-06-1985వ తేదీన మా తాతగారు వారి సోదరులతో కలసి వ్రాయించుకున్న అన్‌రిజిష్టర్డ్ డాక్యుమెంటు మార్గమధ్యంలో ఎక్కడో పడిపోయినది. కావున సదరు డాక్యుమెంటు ఎవరికయినా దొరికిన ఎడల ఈ క్రింది చిరునామాలో అందజేసిన తగు బహుమానాం ఇవ్వబడును.

పగడం వీర వెంకటేశ్వరరావు,
డోర్ నెం 2-281 ప్రత్తిపాడు గ్రామం,
ప్రత్తిపాడు మండలం, కాకినాడ జిల్లా
పిన్-533432. ఫోన్ నెం.9640557859

ప్రకటన

కాకినాడ కాపురస్తులు, చెలికాని రామకృష్ణారావు గారి కుమారుడు విజయకుమార్ గారికి కాకినాడ జిల్లా రిజిస్ట్రార్ వారి కార్యాలయములో రిజిస్టర్ నెం. 7027 మరియు 7028 గా దాఖలు పడిన దిగువ షెడ్యూలు ఆస్థిని నాక్లయింట్ అయిన చిత్రాడ గ్రామ కాపురస్తుడు బస్వా కొండబాబు అనువారు కొనుగోలు చేయుటకు నిర్ణయించుకొని ది. 10-07-2024 తేదీన క్రియ అగ్రిమెంటు వ్రాయించుకొని యున్నారు. సదరు ఆస్తి లింక్ డాక్యుమెంట్ అయిన రిజిస్టర్ నెం. 2133/91 మిస్ అయినట్లు అమ్మకపుదారు తెలిపియున్నారు. సదరు షెడ్యూలు ఆస్థి కొనుగోలు విషయములో ఎవరికైనా ఎటువంటి అభ్యంతరములు వున్న యెడల, ఈ ప్రకటన తేదీనుండి 15(పదిహేను) రోజులలోపు దిగువ తెలిపిన చిరునామాకు వారి వారి అభ్యంతరములు తెలుపవలసినదిగా కోరడమైనది. లేనిచో సదరు ఆస్థి కొనుగోలు విషయములో ఎవరికి ఎటువంటి అభ్యంతరములు లేవని భావించి , నా క్లయింట్ షెడ్యూలు ఆస్థిని రిజిస్టర్ చేయించుకొనుట జరుగునని, మరియు ఆపై తెలుపు అభ్యంతరములు నా క్లయింట్ ను ప్రభావితము చేయవని యిందుమూలముగా తెలుపడమైనది.

షెడ్యూలు

కాకినాడ జిల్లా, సర్పవరము సబ్‌రిజిస్ట్రార్ లో చేరిన , కాకినాడ రూరల్ మండలము రమణయ్య పేట గ్రామ పంచాయితికు చెందిన, రమణయ్యపేట సర్వే నెంబరు 12/2,. LP నెం. 10/89 గా డైరెక్టరు ఆఫ్ టౌన్ ప్లానింగ్ వారిచే ఆమోదించబడిన లే- అవుట్, ప్లాట్ నెంబర్లు 31 మరియు 32 ల యొక్క 533.32 చ/గ స్థలమునకు హద్దులు.
తూర్పు : రోడ్
పడమర : ప్లాట్ నెం.30
దక్షిణము : రోడ్
ఉత్తము : ప్లాట్ నెం.23 మరియు 24

B. గౌరిమణి,
అడ్వకేట్, పిఠాపురము,533450
9000287043
పిఠాపురం
03-09-2024

ఇంటి పేరు మార్పు ప్రకటన.

ఉర్రింకల సురేష్ (క్రొత్త ఇంటి పేరు), తండ్రి : అబ్బులు, నివాసం : డోర్ నెం.2-89, గౌడ రామాలయం వీధి, శంకరాపురం గ్రామం, నిడదవోలు మండలం, ప.గో.జిల్లా, (ప్రస్తుతం తూ.గో.జిల్లా) ఆం.ప్ర.-534301 ఇంతకుముందు **వరింకల సురేష్ (పాత ఇంటి పేరు)** అను పిలువబడే నేను **వరింకల సురేష్** గా ఉన్న **(పాత ఇంటి పేరు)**ను **ఉర్రింకల సురేష్ (క్రొత్త ఇంటి పేరు)** గా మార్చుకునుచున్నాను. ఇక నుండి నా యొక్క పేరు **ఉర్రింకల సురేష్ (క్రొత్త ఇంటి పేరు)** ను అన్ని లావాదేవీలలో ఉపయోగించవలెనని సంబంధిత అధికారులను కోరుచున్నాను.

మహారాజశ్రీ కాకినాడ 4వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
I.A. 147/2024 in O.S.188 / 2017

Between:
Bathula Esther Rani
...Petitioner/Plaintiff
and
Abbireddy Janaki, W/o. Pangam Rajasekhar, D.No.3-4-174/23/506, K.K.R. Apartments, ICICI Bank, Kanthareddy Nagar, Athapur, Hyderabad
...7th Respondent

పై నెంబరు దావా O.S.188 / 2017రు కేసులో 7వ ప్రతివాదిగా చేర్పించమని దాఖలుచేసిన పై నెంబరు పిటిషన్‌లో పైన తెలిపిన 7వ రెస్పాండెంటుకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపించిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నందున, సదరు 7వ రెస్పాండెంటు పై కోర్టువారి ఎదుట ది.**09-09-2024** సం॥రం తేదీని పగలు **10.30** ని॥లకు హాజరయి ఆక్షేపణలు ఉన్నయెడల తెలియపర్చుకోవలెను. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానించబడునని యిందు మూలంగా తెలియజేయడమైనది.

అల్తాఫ్ మహమ్మద్
పిటీషనర్ తరపు అడ్వకేట్
సెల్: 9848047860
కాకినాడ
01-09-2024

వేలం ప్రకటన
మహారాజశ్రీ కొవ్వూరు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P.No.152/2014 in O.S.No.338/2012

Between:
డి. హెచ్. ఆర్/వాది :గోనెల వీర వెంకట సత్యనారాయణ,తండ్రి. వెంకట రత్నం, డోర్.నెం. **10-11-36**/ఎ, నిడదవోలు, నిడదవోలు (మం) లోగడ ప॥గో॥జిల్లా. ప్రస్తుతం తూ॥గో॥జిల్లా.
Vs
జెడిఆర్/ప్రతివాది : గుడిగంట్ల వెంకట శ్రీనివాస్,తండ్రి లేటు వెంకటస్వామి, డోర్.నెం. **11-4-161**, కేరాఫ్: తాజ్ రెస్టారెంట్, రైల్వేస్టేషన్ వద్ద, నిడదవోలు, నిడదవోలు మండలం, లోగడ ప॥గో॥జిల్లా, ప్రస్తుతం తూ॥గో॥జిల్లా.

పై నెంబరు డిక్రిలో డి. హెచ్. ఆర్‌కు రావలసిన డిక్రీ భాకీ వసూలు నిమిత్తం జె.డి.ఆర్ తాలూకు ఈ దిగువ షెడ్యూలు స్థిరాస్థిని, శ్రీ పై కోర్టు వారిచే ది. **27-09-2024** తేదిన ఉదయం **10.30** ని॥లకు లగాయితు బహిరంగ వేలం జరుగును. కావలసిన వారు వచ్చి పాడుకొనవచ్చును. వేలపు షరతులు కోర్టు నజారత్ నందు గాని డి. షెచ్.ఆర్ తరపు అడ్వకేట్ ఆఫీసు నందుగాని తెలుసుకొనగలరు.

షెడ్యూలు

1వ ప్రతి: లోగడ ప॥గో॥జిల్లా ప్రస్తుతం తూర్పుగోదావరి జిల్లా, నిడదవోలు (మం) నిడదవోలు సబ్‌రిజిస్ట్రార్ నిడదవోలు టౌన్,నిడదవోలు మున్సిపాలిటి ఆర్.యస్.నెం.653/14రు దాఖలాడోర్ నెం.**2-20-12**రు గల ఇంటికి సమీపమున గల చ॥గ॥66లు ఖాళీ స్థలమునకు హద్దులు.
తూర్పు : మెహబుబ్ ఉన్నీసా గారి స్థలం
దక్షిణం : సిమ్మెంట్ రోడ్డు
పడమర : దొంగ బుల్లి వెంకన్న గారి స్థలం
ఉత్తరం : సిమ్మెంట్ రోడ్డ్

ఈ హద్దుల మధ్య చ॥గ॥66లు స్థలము యిందలి సమస్తములు సమస్త ఈజిమెంటు హక్కులతో సహా వేలం కాబడును. డి. హెచ్. ఆర్. కిమ్మత్తు.రు,**60,000/-**లు అమీను గారి కిమ్మత్తు రూ. **9,90,000/-లు.** S.Ro.Value **9,57,000/-**

మేడూరి వి.యస్.కె.శ్రీనివాస్
డి. హెచ్. ఆర్. తరపు న్యాయవాది
కొవ్వూరు,949171390
కొవ్వూరు
ది.30-08-2024